శివాలయంలో కార్తీక మాస పూజలు

సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీ లలితా నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మన్సూరాబాద్, నవంబర్ 4: కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని పరమశివుడికి పూజలు నిర్వహించారు. ఓం నమశివాయ.. ఓం నమశివాయ అంటూ భక్తులు శివనామస్మరణ చేశారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీల లితా నాగలింగేశ్వర స్వామి దేవాలయం, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయం, నాగోల్ డివిజన్ పరిధి శ్రీదుర్గాదేవి దేవాలయంతో పాటు తదితర ఆలయాలకు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సహారాస్టేట్స్‌కాలనీ ఉత్సవాల అడహక్ కమిటీ సభ్యులు తులసమ్మ, మేకల వెంకట్‌రెడ్డి, కన్నా మహేశ్‌కుమార్, పృథ్వీ, కాలనీవాసులు నర్సింహాగౌడ్, వెంపటి సాయిబ్రిజేశ్, అర్చకులు నాగరాజు శర్మ పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో..

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

సైదాబాద్, నబంబర్ 4 : కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మలక్‌పేట బీ-బ్లాక్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివలింగాలకు అభిషేకాలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వంటి అనేక ప్రత్యేక పూజలను భక్తులు చేశారు. ఓం నమః శివాయ అంటూ ఆ మహా శివుడి కటాక్షం కోసం అత్యంత భక్తిశ్రద్ధలతో, శివనామస్మరణతో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్తీక దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బచ్చా గంగాధర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, నవంబర్ 4 : ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధి భాగ్యనగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో యంత్ర ప్రతిష్ఠ, ఆలయం ఎదుట ధ్వజ స్తభం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో, వేద పండితులు మంత్రోచ్చరణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, కమిటీ సభ్యులు ప్రకాశ్, యాదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బీరప్ప, సత్తయ్య, రాములు, భిక్షపతి, జంగయ్య, ఐలయ్య, మల్లేశ్, రమేశ్, ఏకానందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సగన్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బెంచీలను ప్రారంభిస్తున్న యూజీడీ అడిషనల్ కమిషనర్ డా. సునంద

చిత్రాలేఅవుట్ కాలనీ పార్కులో బెంచీలు ప్రారంభం

ఆర్కేపురం, నవంబర్ 4 : సీఎస్ఆర్ (సామాజిక బాధ్యత) కార్యక్రమంలో భాగంగా నెస్టల్ కంపెనీ ప్రతినిధులు ప్లాస్టిక్ వెస్టేజ్‌తో తయారు చేసిన 5 బెంచీలను చిత్రాలేవుట్ కాలనీ పార్కులో ఏర్పాటు చేశారు. ఈ బెంచీలను జీహెచ్ఎంసీ యూజీడీ అడిషనల్ కమీషనర్ డా.సునంద హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ యూజీడీ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ, మేనేజర్ సత్యనారాయణ, చిత్రాలేఅవుట్ కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేశ్, కార్యదర్శి కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, రంగారావు, ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సీతారాం

కందుకూరు, నవంబర్ 4 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీడ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకావద్దని కోరారు. డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎస్ఐ సైదులు, ప్రిన్సిపాల్ మహరాజు, లెక్చరర్లు పర్వతాలు, జ్యోతి, రామిరెడ్డి, శ్రీనివాస్, రాధ, ప్రవీణ, యాదయ్య, పెద్దయ్య, రాఘవులు, సుధారాణి పాల్గొన్నారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, నవంబర్ 4 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన డీజే స్పోర్ట్స్ హబ్‌లో కరాటే క్లాస్‌లను ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే దేశానికి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుందన్నారు. కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సైదులు, శ్రీకాంత్, అరవింద్, మహేశ్, రాము, శివ, విప్లవ్ పాల్గొన్నారు.

14 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, నవంబర్ 4: బ్యాడ్మింటన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న సింగిల్స్, డబుల్స్ విభాగం పోటీల పోస్టర్‌ను సోమవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 11, 13 విభాగాల్లో నాగోల్‌లో నిర్వహించనున్న బ్యాడ్మింటన్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విజేతలకు రూ. 1.50 లక్షల చెక్కును అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికాస్ హర్ష యాదవ్, నాగరాజు, రమేశ్ పిల్లలమర్రి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్

కందుకూరు, నవంబర్ 4 : కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ సూచించారు. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు ధర రూ. 2,320 వేలు, ప్రభుత్వం చెల్లిస్తున్న రూ. 500 బోనస్‌ను కలుపుకొని రూ. 2,820 చెల్లిస్తామని తెలిపారు. అదే విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 వేలను చెల్లిస్తామని వెల్లడించారు. రైతులు నాణ్యమైన వడ్లను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ పొట్టి ఆనంద్, డైరెక్టర్లు సురుసాని శేఖర్ రెడ్డి,నర్ల నర్సింహ, గౌర పర్వతాలు, గానుగపేట అంజమ్మ, కొరివి యశోద, తీగల జగదీశ్వర్‌రెడ్డి, సత్తినేని వెంకట్‌రాంరెడ్డి, సాదపాండురంగారెడ్డి, చంద్ర నాయక్, సీఈఓ నిమ్మ యాదగిరిరెడ్డి, వ్యవసాయ అధికారి క్రిష్ణమోహన్, ఏఈఓ రాజు, సిబ్బంది మహేశ్, పర్వతాలు, రాకేశ్, రమేశ్. పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్ : ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎన్బీఐ కాలనీ, 11కేవీ సంతోష్ నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10. 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ సలీంనగర్, 11కేవీ ఐఎస్ సదన్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Sri Laxmi Traders,** is purchasing H.No. 5-75/63/A/1/R2, Plot No. 25, Southern Part, land admeasuring 180 sq.yds., in survey no. 154, 155, 156 and 239 situated at Injapur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District from **Avunuri Lakshmi** who acquired the same vide Registered sale deed no. 3114/2024 dated 4-4-2024.

Whosoever has got any claims or rights over the above mentioned property. Please contact **J.Sivanesan,** Advocate, Contact No. **9393099915** within 10 days from date of publication of this notice

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు జంపుల భగవాన్‌దాస్‌ను పరామర్శిస్తున్న యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మోహన్‌రెడ్డినగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జంపుల భగవాన్‌దాస్ సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో థైరాయిడ్ గడ్డతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో సోమవారం నాయకులతో కలిసి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జంపుల భగవాన్‌దాస్ బాగోగులను ఈఎస్ఐ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రాధికను అడిగి తెలుసుకున్నారు. పార్టీ భగవాన్‌దాస్‌కు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, కొంపల్లి జగదీష్, అశోక్‌కుమార్, కార్తీక్ ముదిరాజ్ తదితరులున్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో సత్తాచాటిన క్రీడాకారులు

మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 4: ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర లెవల్ విష్యూ ఛాంపియన్‌షిప్-2024 లో మైలార్‌దేవ్‌పల్లిలోని మహవీర్ విష్యూ మార్షల్ ఆర్ట్స్‌కు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ నెల 2 నుంచి 4 వరకు మహబూబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ కేసముద్ర పాఠశాలలో నిర్వహించిన ఛాంపియన్‌షిప్‌లో జయవర్ధన్ 56 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, సంగమేశ్ 48 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్, శ్రీశాంత్ 52 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్, సాయిచరణ్ 60 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్, అనన్య 56 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం టి.ప్రకాశ్‌గౌడ్ పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుబ్రమణ్యం కాలనీలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో డివిజన్ పరిధిలోని కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్ మంద,మహేష్‌కుమార్,కొండల్‌రావు,పద్మారెడ్డి,శ్రీకాంత్‌బిల్లపాటి,ఫణికుమార్, కిశోర్, మురళి,రాజేష్‌ఖన్నా,సురేందర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. – బండ్లగూడ

దేశ సమగ్రతకు అంకితభావంతో పనిచేయాలి

సైదాబాద్, నబంబర్ 4 : ఉద్యోగులందరూ తమ వ్యక్తిగత, వృత్తి జీవితంలో అత్యంత సమగ్రతను పాటించాలని మిధాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ ఝా అన్నారు. కంచన్‌బాగ్ మిధాని ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని)లో విజిలెన్స్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మినీరత్న పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లో సీవీసీ సూచనల మేరకు వారం రోజులపాటు ' సమగ్రత యొక్క సంస్కృతి కోసం' అనే నినాదంతో విజిలెన్స్ అవేర్‌నెస్-2024 నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఏడాది దేశం యొక్క శ్రేయస్సు కోసం, సమగ్రత సంస్కృతి, నిత్యనిష్టకు సంస్కృతికి, దేశాభివృద్ధి కోసం వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశాన్ని సంపన్న దేశంగా మార్చే లక్ష్యంతో విజయం సాధించడానికి, మిధాని ఉద్యోగులందరూ అభివృద్ధికి సహకరించడానికి, కట్టుబడి పని చేయడానికి దోహదపడాలన్నారు. దేశాన్ని అవినీతి రహిత, అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఉద్యోగలందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్ హౌస్ జాగృతి మ్యాగజైన్‌ను మిధాని ఫైనాన్స్ డైరెక్టర్ గౌరీ శంకరరావు, ప్రొడక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ ముత్తుకుమార్‌లతో కలిసి డాక్టర్ సంజయ్ కుమార్ ఝా విడుదల చేశారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సంబంధించి ఉద్యోగులకు వివిధ క్విజ్ పోటీలు, ఆన్‌లైన్ మోడ్‌లో పోటీలను నిర్వహించటంతో పాటు, అవినీతికి వ్యతిరేఖ వాకథాన్ రన్ మిధాని పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు. బీవీడీఏవీ పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మిధాని ఫైనాన్స్ డైరెక్టర్ గౌరీ శంకరరావు, ప్రొడక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ ముత్తుకుమార్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

మ్యాగజైన్‌ను విడుదల చేస్తున్న మిధాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ ఝా

బీసీడీఏవీ పాఠశాల విద్యార్థులతో సంజయ్ కుమార్ ఝా

హ్యాపీ హోమ్స్‌లో సమస్యలు పరిష్కరించండి



సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న స్థానికుడు

బండ్లగూడ,నవంబర్ 4: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హ్యాపీ హోమ్స్‌లో సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకుడు సయ్యద్ ముజమీల్ అహ్మద్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాపీ హోమ్స్‌లో విద్యుత్ దీపాలు,గుంతల మయంగా మారిన రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రేపు చలో తుక్కుగూడ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంజేఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి శివకుమార్ మాదిగ

శంషాబాద్ రూరల్, నవంబర్ 4 : చలో తుక్కుగూడను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చలో తుక్కుగూడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మాదిగల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందని ఆరోపించారు. 6న తలపెట్టిన చలో తుక్కుగూడ సభను విజయవంతం చేసి సీఎం గుండెలు అదిరేలా చేయాలని సూచించారు. తెలంగాణలోని మాదిగ సోదరులు లక్షలాదిగా తరలిరావాలన్నారు. ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు భానుప్రసాద్, శంషాబాద్ అధ్యక్షుడు మహేష్,సిద్ధు, అఖిల్,పవన్, సాయి, ధరణి, వర్ష, రేవతి, శ్రీచరణ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ సుష్మారెడ్డి

శంషాబాద్ రూరల్, నవంబర్ 4 : మున్సిపల్ కార్మికులకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. శంషాబాద్ మున్సిపల్ కార్మికులకు స్థానికంగా ఉన్న సంత్ శ్రీఆశారామ్‌జీ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చేతుల మీదగా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడం కోసం ఎంతో పనిచేస్తారని అలాంటి వారికి దుస్తులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, కార్మికులు ఆశ్రమం ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ లావణ్య

మణికొండ, నవంబర్ 4: ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని కౌన్సిలర్ యాలాల లావణ్య తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ శివపురి కాలనీలో సోమవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారం అందించాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దేవేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయండి

గోల్నాక, నవంబర్ 4 : యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వానకాలంలోపు మూసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తా నుంచి మూసారాంబాగ్ వరకు రూ.52 కోట్లతో ఏర్పాటు చేస్తోన్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్, అధికారులతో కలసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూమిని వీలైనంత త్వరగా సేకరించాలని సూచించారు. బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం జరుగడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిర్మాణంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఇందుకు పలుశాఖల అధికారులు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేగం పెంచి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ నార్త్ జోన్ ప్రాజెక్ట్ విభాగం అధికారులు రోహిణి, రేణుక, ప్రశాంత్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు రమేశ్ బాబు, ప్రశాంతి, పవన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు